
అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి


అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, ఉద్యోగులు

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

నమస్తే తెలంగాణ యంత్రాంగం, డిసెంబర్ 6 : రాజ్యాంగ నిర్మాతకు జిల్లా ప్రజలు ఘన నివాళి అర్పించారు. జిల్లా కేంద్రంతోపాటు అన్ని మండలాల్లో బుధవారం బాబా సాహెబ్ వర్ధంతి నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. దేశానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన సేవలతోపాటు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో అశోక్‌నగర్ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టరేట్‌లో బాబా సాహెబ్ చిత్రపటానికి కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, టీఎన్జీవోస్ నాయకులు, ఉద్యోగులు ఘన నివాళులర్పించారు.


కామారెడ్డిలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో..


బాన్సువాడలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ శ్రీనివాస్‌ప్రసాద్, దళిత సంఘాల నాయకులు


అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్


బీర్కూర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దళితులు


బాన్సువాడలో నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు


నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో..


జనగామలో పూలమాల వేస్తున్న వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, దళిత నాయకులు


భిక్కనూరులోని టీయూ సౌత్ క్యాంపస్‌లో..


భిక్కనూరులో నివాళులర్పిస్తున్న దళిత నాయకులు


బోర్లం గ్రామంలో నివాళులర్పిస్తున్న దళిత సంఘం నాయకులు


బీర్కూర్ జ్యోతిబా పూలే పాఠశాలలో..


కౌలాస్‌లో నివాళులర్పిస్తున్న పంచాయతీ సిబ్బంది


రాజంపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు, చిన్నారులు